## 152. (307)

"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు లోకమునకు వచ్చెను" లూకా 19:10

పల్లవి: అంధకార లోకమునకు – వెలుగునివ్వ ప్రభువు వచ్చెను
స్తుతి మహిమ ప్రభువునకే

1. నిష్కళంక బలి నిర్దోష ప్రభువే అమూల్య రక్తమేగ ముక్తిమార్గము
ఏమి యర్పించెదము దానికి బదులుగా స్తుతి మహిమ ప్రభువునకే ॥అంధ॥
2. మృత్యువుపై జయమునొంది మన ప్రభువు ప్రార్థించుచుండె తండ్రి కుడిప్రక్కను
ఏమి యర్పించెదము దానికి బదులుగా స్తుతి మహిమ ప్రభునకే ॥అంధ॥
3. జీవజ్యోతి రక్షకా నీవే ప్రతిఫలం నీవే ప్రేమ సత్యానంద ధైర్యము
సర్వమందు నమ్మదగిన వాడవు నీవే స్తుతి మహిమ ప్రభునకే ॥అంధ॥